## యు.జి.సి. సౌజన్యంతో జాతీయ సదస్సు

# ఆధునిక తెలుగు, సంస్కృత వచన కవితారూపాలు

**13,14 మార్చి 2020** (శుక్ర, శనివారములు)



నిర్వహణ

## తెలుగు & ప్రాచ్య భాషా విభాగం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం**

నాగార్జున నగర్ - 522 510,

గుంటూరు, ఆంధ్రప్రదేశ్.

**ఆచార్య ఎన్.వి. కృష్ణారావు**
సదస్సు సంచాలకులు
తెలుగు & ప్రాచ్య భాషా విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జున నగర్ - 522 510
ఫోన్ : 0863 - 2346500
0863 - 2346501

## పరిశోధన పత్రసమర్పణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్థాపించి నేటికి నలభై నాలుగు వసంతాలైంది. ఈ 44 ఏళ్ళలో విద్యాప్రచార, ప్రసార ప్రణాళికలలో విశ్వవిద్యాలయం ఎన్నో విధాలుగా, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు దూసుకు పోయిన ఫలితము నాక్-'ఏ' గ్రేడ్ సాధన. అదే రీతిలో ప్రారంభంనుండి వున్న తెలుగు & ప్రాచ్య భాషా విభాగం విద్య, పరిశోధన, ఉపాధి విషయకంగా ఎంతో పురోగతిని సాధించింది. పునశ్చరణ తరగతులకు (Refresher Courses), జాతీయ సదస్సులకు (National Seminars) ప్రత్యేకవేదికగా తెలుగు విభాగం నిలుస్తోంది. ఆ విషయకంగా ఈ సంవత్సరం మార్చి 13,14 తేదీలలో ఆధునిక తెలుగు, సంస్కృత సాహిత్యంపై జాతీయ సదస్సును నిర్వహిస్తోంది.

తెలుగు సాహిత్యానికి ఊపిరులూదిన వారెందరో! తెలుగు సాహితీవైభవానికి చేయూతనందించిన వారెందరో! సంప్రదాయ సాహిత్యం నుండి ఆధునిక, అత్యాధునిక సాహితీరూపాలను తమ భుజస్కంధాలపై మోసి కవితా పీఠలు వేసి, వస్తు వైవిధ్యాన్ని నైవేద్యంగా సమర్పించిన, సమర్పిస్తున్న తెలుగు సాహితీమూర్తుల కవితా తపస్సుకు తలవంచి నమస్కరించవలసిందే. వివిధ కాలాల్లో అనేక విధాలుగా రూపాంతరం చెందిన తెలుగు కవితారూపం ఒక నిరంతర ప్రవాహం, పరిణామం. పద్యకవిత్వం స్థానంలో వచన కవిత్వం చేరటం, మరీ ముఖ్యంగా 20, 21 శతాబ్దంలోని కవులకు ఈ వచన కవిత్వం ఒక ఆలంబనమైంది, ఆయుధమైంది, అవసరమైంది, ఆహ్లాదాన్నందించింది. భావ కవిత్వం మొదలుకొని నేడు నానీలు, రెక్కలు, చుక్కలు, రవ్వలు మొ॥న కవితారూపాలు తెలుగు, సంస్కృత సాహిత్యంలో రావడం మంచి పరిణామమే.

అయితే ఈ ఆధునిక తెలుగు, సంస్కృత వచన కవితా రూపాలు నిర్మాణం ఎలా ఉంది? అది సమాజానికి ఏ విధమైన ప్రయోజనాలను కలిగిస్తున్నాయని వివేచన చేసి విశదీకరించవలసిన బాధ్యత సాహితీమూర్తులపై ఉంది. ఆ లక్ష్యంతోనే ఈ రెండు రోజుల జాతీయ సదస్సు ఏర్పాటు చేయడమైంది.

కాబట్టి పరిశోధకులు, సాహితీవేత్తలు తమ అమూల్యమైన పరిశోధనా పత్రాలు సమర్పించవలసిందిగా కోరుచున్నాం.

### సూచనలు

1) పత్ర సమర్పకులు తమ అంగీకారాన్ని తెలియజేస్తూ పత్ర సారాంశాన్ని (DTP abstract with ANU 7 Ver.) పంపటానికి చివరితేది 07.03.2020.

2) పరిశోధన పత్రాలు సమర్పించవలసిన చిరునామా

**ఆచార్య ఎన్.వి. కృష్ణారావు**
తెలుగు & ప్రాచ్య భాషా విభాగము,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జుననగర్ - 522 510.
E-mail : vkraonarisetty@yahoo.com

### నమోదు రుసుము

3) పత్ర సమర్పకులకు రూ. 400/-
పరిశోధక విద్యార్థులకు రూ. 200/-

4) పత్ర సమర్పకులు పూర్తి పత్రాన్ని సదస్సుకు విచ్చేసినప్పుడు సమర్పించాలి. ఇలా సమర్పించిన వారికి మాత్రమే "ప్రమాణ పత్రం" జారీ చేయబడుతుంది.

### ముఖ్య గమనిక

ఆర్థిక వనరులు పరిమితం కావటం చేత టి.ఏ., డి.ఏలు ఇవ్వలేమని తెలియజేయటానికి చింతిస్తున్నాం.

### పత్ర సమర్పణకు కొన్ని అంశాలు

1. భావ కవిత్వం
2. అభ్యుదయ కవిత్వం
3. దిగంబర కవిత్వం
4. విప్లవ/ ఉద్యమ కవిత్వం
5. పైగంబర కవిత్వం
6. హేతువాద కవిత్వం
7. మానవతా కవిత్వం
8. దీర్ఘకవిత
9. నానీలు, హైకూలు
10. రెక్కలు, రవ్వలు
11. ఇతర వచన కవితా రూపాలు

### నమోదు రుసుము వివరాలు

నమోదు రుసుము డి.డి.రూపంలో ఎస్.బి.ఐ. ఎ.ఎన్.యు. బ్రాంచీలో చెల్లునట్లుగా ఆచార్య ఎన్.వి. కృష్ణారావు, సందస్సు సంచాలకులు, తెలుగు & ప్రాచ్య భాషా విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510 పేరున డి.డి. తీసుకోవాలి.

**ఆచార్య ఎన్.వి. కృష్ణారావు**
సదస్సు సంచాలకులు
తెలుగు & ప్రాచ్య భాషా విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జున నగర్ - 522 510
ఫోన్ : 0863 - 2346501, 2346500
సెల్ : 94902 18173

**డా॥ ఇ. మాధవి**
కోశాధికారి
తెలుగు & ప్రాచ్య భాషా విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జున నగర్ - 522 510
ఫోన్ : 0863 - 2346500

ముఖ్య సలహాదారులు :
**ఆచార్య పి. వరప్రసాద మూర్తి**